# 'కరోనా బాధిత ప్రజలను ఆదుకోవటానికి తక్షణ చర్యలు చేపట్టాలి'

## సిపిఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలలో డిమాండ్

**సిపిఐ(ఎంఎల్)** కేంద్ర కమిటీ మే 28వ తేదీన కరోనా బాధితుల ప్రజలను ఆదుకోవటానికి ప్రజలం దరికీ ఉచిత వ్యాక్సిన్‌ను కేంద్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపై అందించాలని, కరోనా వైద్యం పేరుతో కార్పొరేట్ హాస్పిటల్స్ చేస్తున్న నిలువుదోపిడి అరికట్టాలని, కర్ఫ్యూ, లాక్‌డౌన్‌తో పనులు కోల్పోయిన పేద, సామాన్య కుటుంబాలన్నింటికీ పదివేల రూపాయల ఆర్థిక సహాయం, ఉచిత రేషన్ అందించాలని త దితర డిమాండ్ల ప్రాతిపదికపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చింది. ఈ పిలుపునందుకొని వివిధ ప్రాంతాలలో కరోనా తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ పార్టీ కమిటీలు, రైతు, కూలీ, కార్మిక, ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమాలను అమలు జరిపాయి.

విజయనగరం జిల్లా పార్వతీపురంలో రైతుకూలీసంఘం నాయకత్వాన ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతుకూలీసంఘం జిల్లా కార్యదర్శి డి.వర్మ మాట్లాడుతూ... కరోనా ఉపద్రవము నుంచి ప్రజలని కాపాడటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రజల ఆరోగ్యాల కంటే కుంభమేళాలు నిర్వహించి ఎన్నికల ప్రయోజనాలు పొందాలని చూడటం విచారకరమని, కరోనా బాధిత కుటుంబాలకు తక్షణ సహాయక చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఊయక ముత్యాలు, శీనునాయుడు, బి.నర్సింగరావు, ఎం.భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలో ఏ ఐ.ఎఫ్.టి.యు(న్యూ) నాయకత్వాన విజయనగరం అరుణ జూట్ మిల్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం రాష్ట్రనాయకులు బి.శంకర్‌రావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రెండవ దశ కరోనా బీభత్సాన్ని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా కరోనా కారణంగా ఉపాధి కోల్పోయిన వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు ఉచితంగా సహాయం అందించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎం అప్పల్రాజు, అరుణ జూట్ మిల్ కార్మిక నాయకులు పి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్, వై.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన డిమాండ్లను ప్లే కార్డుల రూపంలో ప్రదర్శించి నినాదాలు చేశారు.

కృష్ణాజిల్లా నందిగామలో పార్టీ ఆఫీస్ వద్ద సిపిఐ (ఎం-ఎల్) నాయకత్వాన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు ఎం.రాంబాబు మాట్లాడుతూ కరోనా నియంత్రణ చర్యలు అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు సకాలములో తీసుకోని ఫలితంగా కరోనా రెండవ దశ గ్రామాల్లో వేగంగా విస్తరించి ఎంతో మందిని బలి తీసుకుందని, ఇప్పటికైనా పాలకులు గ్రామాల్లో కరోనా పీడిత ప్రజలను ఆదుకునే చర్యలను యుద్ధ ప్రాతిపదికపై చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎలమందా రెడ్డి, వెంకటరెడ్డి, స్త్రీవిముక్తి సంఘటన కృష్ణా జిల్లా కార్యదర్శి ఎం కామేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో సిపిఐ (ఎం-ఎల్) నాయకత్వాన తరిమెల నాగిరెడ్డి భవనం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు డివిఎన్. స్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పాలకులు ఎన్నికలు, కుంభమేళాలు నిర్వహించి వ్యాధిని మరింత తీవ్రతరం చేశారని, కరోనా వ్యాధిని అరికట్ట డంలో పాలకులు పూర్తిగా విఫలమైనందున ప్రజలు పిట్టల్లా రాలిపోయారని, ఈ మరణాలకు ప్రభుత్వా లే బాధ్యత వహించాలని, ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన కరోనా నివారణ చర్యలు, సహాయక చర్యలు చేప ట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎస్. లలితకుమారి, పరిటాల కోటేశ్వ రరావు, కార్మిక సంఘం నాయకులు ఎమ్మెస్.సాయి, మహిళా సంఘం నాయకులు రేణుక తదితరులు పా ల్గొన్నారు.

కావలి ఏరియా కలిగిరి మండలం క్రాకుటూరు గ్రామములో రైతు కూలీ సంఘం, స్త్రీ విముక్తి సం ఘటనల నాయకత్వాన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) జిల్లా నాయ కులు లక్ష్మిరెడ్డి, నవయువ సమాఖ్య జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్, రైతుకూలీ సంఘం సభ్యులు బి.మాల్యాద్రి, మహిళాసంఘం సభ్యులు చిన్నమ్మ మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు. కావలి మండలం రాముడుపాలెం గ్రామములో కూడా రెండు సంఘాల నాయకత్వాన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ ఈ కార్యక్రమములో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా నాయకులు ఎల్ శ్యామల, రైతుకూలీ సంఘం, మహిళా సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కరోనా విస్తరించకుండా పాలకు లు సమగ్ర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సిపిఐ(ఎం-ఎల్) కేంద్రకమిటి పిలుపులో భాగంగా, తూర్పుగోదావరిజిల్లా దేవీపట్నం మండలం కొండ మొదలు ఏరియాలో ఏజెన్సీ గిరిజన సంఘం (రైతుకూలీ సంఘం ఆంధ్రప్రదేశ్-అనుబంధం) నాయక త్వంలో మే 28, 29 తేదీలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

ఏజన్సీ ప్రాంతాలలో రోడ్, రవాణా సౌకర్యాలు లేనందున స్థానికంగా పంచాయితి స్థాయిలోనే క్వారైం టెన్ సెంటర్లు ఏర్పాటుచేసి, ఆక్సిజన్ ఏర్పాటుచేసి, ఇంటికే వెళ్ళి టెస్ట్‌లు చేసి, డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యం అందించాలని వివిధ డిమాండ్స్‌ను ప్రభుత్వం ముందుంచారు.

ప్రజలు బయటకు వెళ్ళినప్పుడు ప్రతి ఒక్కరు మాస్క్ ధరించాలని, చేతులు సబ్బుతో కడుక్కోవాలని, దూరం దూరం పాటించాలని తదితర నినాదాలు, ప్లకార్డులు తయారుచేసి టీముగా కొండమొదలు, మెట్ట గూడెం, కానివాడ, పెద్దగూడెం, కొక్కెరగూడెం, కొత్తగూడెం, కత్తనపల్లి, సోమర్లపాడు గ్రామాలలో ప్ర దర్శనచేసి, ఆయా గ్రామాలలో ప్రజలతో సమావేశాలు నిర్వహించి జాగ్రత్తలు చెప్పారు.

ఈ కార్యక్రమాన్ని ఏజన్సీ గిరిజన సంఘం అధ్యక్షులు ఇల్లా రామిరెడ్డి సోమర్లపాడులో ప్రారంభించగా, సంఘం నాయకులు, కార్యకర్తలు వంజం జోగారావు, తాతా బుల్లబ్బాయి, వేట్ల శ్రీరాములు, చింతలాడ వి జయ్‌రెడ్డి, సర్పంచ్ వేట్ల విజయ తదితర 20 మంది కామ్రేడ్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెంకటగిరిలో కాళహస్తి శేషయ్య స్మారక భవనం వద్ద సిపిఐ(ఎం-ఎల్) నాయకత్వాన నిరసన కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు వీరయ్య మాట్లాడుతూ కరోనా బాధిత ప్రజలం

దరికీ  ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు సిహెచ్  చిన్న ఓబయ్య, స్త్రీ విముక్తి  సంఘటన  నాయకులు  కె.అజిత, రైతు కూలీ సంఘం నాయకులు జి.కృష్ణారెడ్డి, ఎన్‌వైఎస్  నాయకులు రవి,  నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు సండే మార్కెట్ సెంటర్లో సిపిఐ (ఎమ్మెల్) నాయకత్వాన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా  పార్టీ రాష్ట్ర నాయకులు జె. కిషోర్‌బాబు మాట్లాడుతూ, కరోనా, లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన చిన్న  వృత్తిదారులు,  వ్యాపారులకు  ఉపాధి సౌకర్యాలు కల్పించటానికి  వారి  కుటుంబాలకు నెలకు  పదివేల  రూపాయలు  పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కరోనా బాధిత ప్రజలను కేంద్ర  రాష్ట్ర  ప్రభుత్వాలు గాలికి వదిలేశారని అందుకే  ప్రజలు  కృష్ణపట్నం ఆనందయ్య లాంటి వాళ్ళు తయారుచేసే కరోనా మందుల కోసంఎగ పడుతున్నారని విమర్శించారు. ప్రజా పోరాటాల ద్వారానే పాలకుల మెడలు వంచగలుగుతామని  పిలుపు  నిచ్చారు.  ఈ కార్యక్రమంలో స్త్రీవిముక్తి  సంఘటన నాయకులు  కొండమ్మ,  కార్మిక  సంఘం నాయకులు  శరవణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.